
బుజిలి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సాయిబాబాచారి తదితరులు


జిల్లా ఆర్డీఓ మహిపాల్‌రెడ్డితో పాటు తహసీల్దార్లు, జీహెచ్‌ఎంసీ డీసీ సరిత


పూజల్లో కేఆర్.రాజ్‌కుమార్, మారం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేన్


పూజల్లో ఏలూరు నాచారం లక్ష్మీనర్సింహ్మ స్వామి ఆలయ ఈవో అన్నపూర్ణ దంపతులు


కోట మైసమ్మ మాతేశ్వరి ఘటం ఊరేగింపులో బాబురాజా, ప్యారసాని వెంకటేష్, అశోక్‌యాదవ్


హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న మహా హారతిలో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో బోనాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు జరిగాయి. శనివారం ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అమ్మవార్లకు తొట్టెల, పట్టు వస్త్రాలు సమర్పించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


బజార్‌ఘాట్‌లోని బంగారు ముత్యాలమ్మ ఆలయం వద్ద..


అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న జనగామ మధుసూదన్ గౌడ్ దంపతులు


బుజిలీ మహంకాళికి తొట్టెల సమర్పణలో చైర్మన్ పరమేష్, ఉదయ్‌కుమార్, శ్రీను గౌడ్


ఇమాంపురా రేణుక ఆలయంలో ఒడి బియ్యం సమర్పిస్తున్న మదిర సత్యనారాయణ


జగదాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఏపీ అధికారులు


కబూతర్‌ఖానాలోని మహంకాళి మాతేశ్వరం ఆలయంలో పూజలు చేస్తున్న తిరుపతి శ్రీనివాస్


కలశ ఉద్వాన పూజల్లో ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, శోభారాణి దంపతులు


శాంతినగర్ శ్లోకా ది స్కూల్‌లో.. వైస్ ప్రిన్సిపాల్ అమిత చరణ్


బోనాల ఉత్సవాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు


వివేకనందనగర్‌లోని బంగారు మైసమ్మ ఆలయంలో..


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న విజయవాడ దుర్గ మల్లేశ్వర స్వామి దేవాస్థానం అధికారుల బృందం

భక్తుల పాలిట కొంగు బంగారం.. కోట మైసమ్మ

చార్మినార్: కోట్లా ఆలిజాలోని కోట మైసమ్మ ఆలయ అమ్మవారు భక్తుల పాలిట కొంగు బంగారంగా పిలువబడుతుంది. 400 ఏళ్ల క్రితం భాగ్యనగరం ఏర్పడినప్పుడు దాని చుట్టూ గోడలు, దర్వాజాలు రక్షణగా నిర్మించబడ్డాయి. కొత్త నిర్మాణాలకు ముందు శక్తి పూజ చేయడం ఆనవాయితీగా వస్తుండటంతో అప్పట్లో ఎన్నో ఆలయాలు నిర్మించబడ్డాయి. అప్పట్లోనే కోట్లా ఆలిజా దర్వాజా వద్ద కోట మైసమ్మ మందిరం నిర్మించబడిందని పూర్వీకులు చెబుతున్నారు. తెలంగాణలోనే మూడంతస్తుల్లో ఉన్న ఏకైక మందిరం కోట మైసమ్మ అమ్మవారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి అంతస్తులో కోటమైసమ్మ వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుంది.



బోనాలను వైభవంగా నిర్వహిస్తున్నాం..



కోట్లా ఆలిజాలోని కోట మైసమ్మ ఆలయ అమ్మవారికి గతంలో కన్న ఈసారి బోనాల జాతర ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా ఈనెల 28న అమ్మవారికి భక్తులకు ఘనంగా బోనాలు సమర్పించనున్నారు. ఇదేరోజు సాయంత్రం 6.30 గంటలకు అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించనున్నాం.

– రాయికోటి బాబురాజా, ఆలయ కమిటీ అధ్యక్షుడు

కాంగ్రెస్‌లో యువతకు పెద్దపీట

గోల్కొండ: కాంగ్రెస్ పార్టీలో యువకులకు ఎంతో ప్రాధాన్యం ఉందని రాష్ట్ర మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్వాన్ కాంగ్రెస్ యూత్ విభాగం నాయకుడు ఇమ్రాన్ ఆలీఖాన్ శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓట్లు రావడానికి యువకులు ఎంతో కృషి చేశారన్నారు. మోహిన్ తదితరులున్నారు.

నేడు గోల్కొండ కోటలో 7వ పూజ

గోల్కొండ: గోల్కొండ కోటలో నేడు జగదాంబిక మహంకాళీ అమ్మవారికి 7వ బోనం పూజ జరుగుతుందని ఆలయ కార్యానిర్వహణ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. శనివారం ఆయన కోటపై గల ఆలయంలో 7వ బోనం ఏర్పాట్లపై జరుగుతున్న వివరాలను వెల్లడించారు. సబ్జిమండిలోని నల్లపొచమ్మ, మహంకాళి అమ్మవార్ల బోనాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ ప్యాట నంద కిషన్ తెలిపారు.

తెలుగు ప్రజల ఐక్యతను చాటిచెప్పిన బోనాల పండుగ



చార్మినార్: తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే విధంగా పాతబస్తీలో ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహించడం సంతోషకరమని ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ అన్నారు. విజయవాడ శ్రీ కనక దుర్గమ్మ దేవాలయం తరఫున శుక్రవారం రాత్రి మీరాలంమండి అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆషాఢమాసం సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విజయవాడలో బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించి..తెలుగు ప్రజలు ఎక్కడున్నా కలిసి మెలిసి ఉంటారనే సంకేతాన్ని సమాజానికి చాటి చెప్పిన ఘనత ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీకి దక్కుతుందన్నారు. కనక దుర్గమ్మకు పట్టు వస్త్రాలతో పాటు బంగారు బోనం సమర్పించడం అభినందనీయమన్నారు. ఆయనతో పాటు దుర్గగుడి ఏఈఓ, వేద పండితులు హాజరయ్యారు. భాగ్యనగర్ శ్రీమహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య వారికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.

నేడు డాక్టర్ నాగ్‌నాథ్ మాశెట్టి స్వదేశాగమనం



చార్మినార్: టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగ్‌నాథ్ మాశెట్టి, జగదేవీ దంపతులు విదేశీ పర్యటన ముగించుకుని ఆదివారం నగరానికి రానున్నారు. ఈ నెల 11వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరిన ఆయన లండన్, ప్యారిస్, అమెరికా, స్విట్జర్లాండ్ తదితర 11 దేశాలలో పర్యటించారు. ఆయా దేశాలలో ఇప్పటికే నివసిస్తున్న భారతీయుల సంస్కతీ సంప్రదాయాల కొనసాగింపు...ముఖ్యంగా దక్షిణ భారత్‌లోని కన్నడ, తెలుగు, తమిళ్, మళయాలీల జీవన శైలి తదితర అంశాలను పరిశీలించి నాగ్‌నాథ్ దంపతులు తిరిగి నగరానికి వస్తున్నట్లు టీఎస్ బసవ కేంద్రం ప్రతినిధులు తెలిపారు.

నేటి నుంచి దర్బార్ మైసమ్మ బోనాలు


అమర్‌సింగ్

గోల్కొండ: కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయంలో ఈనెల 28 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ టి.అమర్‌సింగ్ అన్నారు. గండ దీపం, నైవేద్యాలు అనంతరం స్థానిక బాలబాలికలు ప్రత్యేక భరతనాట్యం కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రాత్రి 8 గంటలకు మాతా జాగరణ కార్యక్రమం ఉంటుంది. 29న మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి ర్యాలీ నల్ల పోచమ్మ ఆలయం వరకు ఉంటుంది. గావు బలిగంప సమర్పణ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలయ కమిటీ తరఫున నిర్వహిస్తున్న పోటీల విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం'



సుల్తాన్‌బజార్: అవయవ దాత అంత్యక్రియలకు కేంద్ర ప్రభుత్వం రూ.10 వేలు మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అవయవ, శరీర దాతల అసోసియేషన్, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం కోఠి ఉస్మానియా మెడికల్ కళాశాలలోని అల్యూమిని ట్రస్ట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..జీవన్ మృతులు (బ్రెయిన్‌డెడ్) అయ్యి అవయవదానం చేసిన అవయవ దాతకు తమిళనాడు ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ఆమె కోరారు. అదే విధంగా ఆగస్టు 3 జాతీయ అవయవదాన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి డాక్టర్ కాట్రగడ్డ భారతి, ప్రధాన కార్యదర్శి గురు ప్రకాష్, పురుషోత్తమ్, బాల గంగాధర్, అంజయ్య, మంజుల వాణి, జెల్లి ఉదయ్‌కుమార్, శశి శ్రీ పాల్గొన్నారు.

నేడు సప్తమాతృక ఆలయ ఫలహారపు బండి ఊరేగింపు


వర్కల నాగరాజు

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ అశోక్‌నగర్‌లోని సప్తమాతృక ఆలయంలో ఆదివారం ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకుడు వర్కల నాగరాజు తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం నుంచే మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారన్నారు. సాయంత్రం ప్రత్యేక పూజల నంతరం ఉప్పుగూడ పురవీధుల్లో ఫలహారపు బండి ఊరేగింపు కొనసాగుతుందని తెలిపారు. ఏడాదంత ఆలయంలో ఉండే అమ్మవారిని బోనాల సందర్భంగా ఫలహారపు బండిలో ప్రతిష్ఠించి భక్తుల దగ్గరికి తీసుకెళ్తామన్నారు.

డీజీపీ జితేందర్‌కు అభినందనలు



అబిడ్స్: రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డిని ఎగ్జిబిషన్ సొసైటీ మాజీ కార్యదర్శి ఆర్. సుఖేష్‌రెడ్డి శనివారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుఖేష్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణలోనే శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో భేష్‌గా ఉంటుందన్నారు.

లాల్‌దర్వాజా బోనాలకు ఏర్పాట్లు పూర్తి



చాంద్రాయణగుట్ట: బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన బోనాల సమర్పణకు లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచే బోనాల సమర్పణ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయానికి రెండు వైపులా బోనాల క్యూ కోసం బారీకేడ్లను ఏర్పాటు చేశారు. రెండు రోజుల ముందు నుంచే ఆర్ అండ్ బీ, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఈ ఏర్పాట్లు చేయడంలో తలమునకలయ్యారు. ఆలయ పరిసరాలలో బాంబు, డాగ్‌స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి.

దేవి మహా అభిషేకంతో బోనాలు ప్రారంభం..

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంలో ఆదివారం ప్రాతః కాలం 4 గంటలకు బలిహరణ, అనంతరం ఉదయం 6 గంటలకు మాజీ రాజ్యసభ సభ్యుడు దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా దేవి మహాభిషేకం ఉంటుంది. తదనంతరం బోనాల సమర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సి.రాజేందర్ యాదవ్ తెలిపారు. రాత్రి 8 గంటలకు శాంతి కల్యాణం ఉంటుంది.

పోలీస్ నిఘాలో ఆలయం..

లక్షకు పైగా భక్తజనం వచ్చే లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయం ఇప్పటికే పోలీస్ నిఘాలోకి వెళ్లిపోయింది. శాంతి భద్రతల పోలీసులతో బాంబు, డాగ్ స్క్వాడ్, ఇంటిలెజెన్స్ వర్గాలు ఆలయ పరిసరాలలో పెద్ద ఎత్తున మోహరించారు. దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా, అదనపు డీసీపీ షేక్ జహంగీర్, ఛత్రినాక ఏసీపీ సీహెచ్.చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్ రెడ్డిలు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

క్రీడాభిమాని సీఎం రేవంత్‌రెడ్డి


బహుమతులను అందజేస్తున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: క్రీడాకారుడు, క్రీడాభిమాని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం రాష్ట్రంలో క్రీడలకు శుభ పరిణామమని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి అన్నారు. శనివారం మాస్టర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డికి ఫుట్‌బాల్ క్రీడ అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. స్వతహాగా క్రీడాభిమాని అయినందువల్ల క్రీడాకారుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించారన్నారు. మాస్టర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.రామారావు, ఉపాధ్యక్షుడు రవికాంత్ శర్మ, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్ఎల్ఎన్.రెడ్డి, కె.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ముజీబ్ హుస్సేన్‌కు సత్కారం



అబిడ్స్: టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం. ముజీబ్ హుస్సేన్‌ను ఘనంగా సత్కారం చేశారు. వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి ముజీబ్ హుస్సేన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేయాలి



చార్మినార్: ప్రభుత్వం తరఫున అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని ఈసారి కొత్త ఆలయాలకు కూడా ఇవ్వాలని భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్‌రావును కోరారు. శనివారం ఆయన పాతబస్తీలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను కలిసిన అనంతరం గాజుల అంజయ్య మాట్లాడుతూ..కొన్నేళ్లుగా ఇప్పటి వరకు ఆర్థిక సాయం అందని పురాతన ఆలయాలున్నాయని..వాటికి కొత్తగా ఆర్థిక సాయం అందజేయాలని కోరినట్లు తెలిపారు.

నాటక రంగ ప్రముఖులకు ఘన నివాళి



నాంపల్లి: తెలుగు నాటక రంగంలో విశేషమైన కృషి చేసిన నాటకరంగ ప్రముఖుల జయంత్యుత్సవాలను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో శనివారం సమావేశ మందిరంలో నిర్వహించారు. తొలుత మొదలి నాగభూషణ శర్మ, దివి శ్రీనివాసదీక్షిత్, దేవదాస్ కనకాల చిత్రపటాలకు నివాళిని సమర్పించారు. ఈ కార్యక్రమానికి లలిత కళాపీఠం పీఠాధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రంగస్థల కళల శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ బి.హెచ్.పద్మప్రియ, అధ్యాపకులు కల్యాణి సుందరమ్మ, ఆంథో నిరాజ్, మల్లాది గోపాలకృష్ణ, బి.నాగిరెడ్డి, వేణుగోపాలాచారి పాల్గొన్నారు.











సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684